క్లుప్తంగా

ఆత్మరక్షణకు కుంగ్‌ఫూ దోహదం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న హవేజ్, శ్రీనివాస్

భువనగిరి : విద్యార్థుల ఆత్మరక్షణకు కుంగ్‌ఫూ దోహదపడుతుందని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అవెజ్‌చిస్తి అన్నారు. ఆదివారం టైగర్స్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక బీచ్‌మహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లా స్థాయి కుంగ్‌ఫూ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో టైగర్స్ కుంగ్‌ఫూ రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ ఎం.శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజర్ లింగం, సందీప్, సాయినాథ్, విజయ్, నవీన్, శ్రీకర్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫిషరీస్ సొసైటీ జిల్లా కన్వీనర్‌గా మత్స్యగిరి



నియామక పత్రం అందుకుంటున్న మత్స్యగిరి

మోత్కూరు : పట్టణానికి చెందిన కోమటి మత్స్యగిరి తెలంగాణ ఫిషరీస్ సొసైటీ జిల్లా కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ ఫిషరీస్ సొసైటీ ఆవిర్భావ సభ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ మత్స్యగిరికి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యగిరి మాట్లాడుతూ.. త్వరలో అన్ని మండలాల్లో కమిటీలు ఏర్పాటు, మహిళా సొసైటీల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని ఎల్లంబావి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొని రైతులకు పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, సంకల్పయాత్ర కన్వీనర్ దాసోజు భిక్షమాచారి, బీజేపీ మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి



సభ్యత్వం అందజేస్తున్న గోద శ్రీరాములు

వలిగొండ : మండలంలో సీపీఐ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలదే కీలకపాత్ర అని, ప్రజా సంఘాల ప్రతిష్టకు, వాటి పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వాలు అందజేశారు. సమావేశంలో పోలేపాక యాదయ్య, బొడిగే సుదర్శన్, సల్వాది రవీందర్, చొప్పరి వెంకటేష్, ఎల్లంకి మహేష్, సూరారం జాను, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువొద్దు



నివాళులర్పిస్తున్న కార్యదర్శి ఎండీ జహంగీర్

మోత్కూరు : అమరుల త్యాగాలు మరువొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు దడిపల్లి లచ్చయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. దీంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అమరుల త్యాగాలను, ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఆయన వెంట పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సిరిపంగి స్వామి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, దడిపల్లి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు పరిశీలన

తుర్కపల్లి : ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ ఆదివారం పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

నిధులున్నాయ్.. పనులెప్పుడు?

- మోదుబావిగూడెం గ్రామానికి బీటీరోడ్డు మంజూరు
- నాలుగు నెలల క్రితమే నిధుల విడుదల
- ఇప్పటికీ మొదలుకాని పనులు
- గ్రామస్తులకు రవాణా తిప్పలు



మోదుబావిగూడెం వెళ్లే రోడ్డు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని మోదుబావిగూడెం గ్రామానికి రోడ్డు సౌకర్యం సక్రమంగా లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామంలో సుమారు 800జనాభా, 304 ఓటర్ల వరకు ఉంటారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పడి సుమారు 40సంవత్సరాలు కావస్తున్నప్పటికీ గ్రామానికి ఇప్పటికీ బీటీరోడ్డు సౌకర్యం లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోనే మారుమూల గ్రామంగా మోదుబావిగూడెంకు పేరుంది. అయినా ఈ గ్రామాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి మంజూరైన నిధులు..

గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బీఆర్‌ఎస్ ప్రభుత్వం కప్రాయపల్లి నుంచి వయా మోదుబావిగూడెం మీదుగా ఉప్పలపహాడ్ వరకు బీటీరోడ్డు నిర్మాణం కోసం రూ.5.50కోట్లు మంజూరు చేసింది. అప్పటి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత శిలాఫలకం సైతం వేశారు. కాని ఇప్పటి వరకు ఆ పనులను మొదలు కాలేదు.

రోడ్డు నిర్మాణం పూర్తి అయితే..

కప్రాయపల్లి వయా మోదుబావిగూడెం మీదుగా ఉప్పలపహాడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే మోదుబావిగూడెం గ్రామస్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. మోదుబావిగూడెం గ్రామం నుంచి ఉప్పలపహాడ్ మీదుగా కప్రాయపల్లి నుంచి మండల కేంద్రంతో పాటు భువనగిరి, మోత్కూరుకు వెళ్లేందుకు వీలుంటుంది. ప్రస్తుతం గుంతలు, గతుకులమయంగా మట్టి రోడ్డు ఉండటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. నిధులు మంజూరైనందున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీటీరోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పనులు ప్రారంభించాలి



కప్రాయపల్లి నుంచి మోదుబావిగూడెం వయా ఉప్పలపహాడ్ వరకు బీటీరోడ్డు నిర్మాణం కోసం అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అధికారులు స్పందించి వెంటనే బీటీరోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టాలి.

– బబ్బూరి రమేష్, గ్రామస్తుడు

ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులం ఇబ్బందులు పడుతున్నాం. అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఉంది. మా గ్రామానికి ఇంత వరకు బీటీరోడ్డు లేదు. రోడ్డు సౌకర్యం సరిగాలేక మా గ్రామానికి బస్సు కూడా రావడంలేదు.

– బుషిగంపల నర్సమ్మ,మోదుబావిగూడెం

బీటీ రోడ్డు నిర్మాణంలో జాప్యం



గ్రామస్తుల సహకారంతో ఎన్నో పోరాటాలతో రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించుకున్నాం. నిధులు మంజూరైనా బీటీరోడ్డు పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారు. గ్రామానికి బీటీరోడ్డు చూడాలన్నదే మా గ్రామస్తుల కోరిక. అధికారులు త్వరంగా బీటీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి.

– బబ్బూరి మాధవి, మోదుబావిగూడెం, సర్పంచ్

ప్రజల సౌకర్యార్థం ర్యాంపుల నిర్మాణం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి రింగ్‌రోడ్డులో నిర్మిస్తున్న దుకాణ సముదాయాన్ని మ్యాప్‌లో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట : పట్టణంలోని గాంధీనగర్ నుంచి యాదగిరిపల్లి వరకు ఉన్న రింగ్‌రోడ్డులో ప్రజల ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ర్యాంపుల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. ఆదివారం పట్టణంలోని గాంధీనగర్‌లో ర్యాంప్‌ల ఏర్పాటుకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ ర్యాంపుల నిర్మాణంతో యాదగిరిపల్లి, వంగపల్లి, గాంధీనగర్, మల్లాపూర్, బీసీకాలనీలకు వెళ్లే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. అనాలోచితంగా ఈ రోడ్డు నిర్మించడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం యాదాద్రి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన నూతన వ్యాపార సముదాయాలను సందర్శించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, వైస్‌చైర్మన్ కాటం రాజు, కౌన్సిలర్లు సీస విజయలక్ష్మి, ముఖ్యర్ల మల్లేష్, బిట్టు హరీష్, నాయకులు గుండ్లపల్లి భరత్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు బంధారపు భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, ఆర్‌అండ్‌బీ ఈఈ శంకరయ్య, అధికారులు భరత్, కరుణాకర్ తదితరులున్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

భువనగిరి : పట్టణంలో ఉదిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తుగా ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను బోయపల్లి నర్సింహారెడ్డి, గూడూరు సహజనందరెడ్డిల సహకారంలో నిర్వహించారు. అనంతరం పోట్లీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉదిత ఇండస్ట్రియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు పాశం రేఖజనార్దన్, డైరెక్టర్లు చేగురి జయమ్మ, రమణవాసు, మేనేజర్ సుజాత, ప్రశాంతి, విజయ తదతరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే జరిమానా విధించాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



ట్రాఫిక్ పోలీసులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు విధించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని లక్కారంలో గల క్యాంపు కార్యాలయంలో పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్‌పై పోలీసులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారికి తగు సూచలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాల్సిందేనన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని పక్షంలో, ముగ్గురు వ్యక్తులు ప్రయాణించే క్రమంలో జరిమానాలు విధించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ట్రాఫిక్ ఆర్‌ఎస్‌ఐ జానయ్య, ఏఎస్‌ఐ కాట్రగడ్డ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మద్దెపురం రాజు

భువనగిరిటౌన్ : తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల కోసం డీడీలు చెల్లించిన గొల్ల, కురుమలకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో సంఘం నాయకుడు దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన జీఎంపీఎస్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీడీలు చెల్లించిన గొల్ల కురుమలు జిల్లాలో 342మంది ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీడీలు చెల్లించిన వారికి గొర్రెల పంపిణీ చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ, ఉపాధ్యక్షుడు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు ఎల్లంల సత్యనారాయణ, శ్రీశైలం, తుమ్మేటి బాలకృష్ణ, జెట్ట చిరంజీవి, ఎల్లముల వెంకటేష్, మల్లేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



సంస్థాన్ నారాయణపురం : క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, ఎస్ఐ

బొమ్మలరామారం : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పెరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్‌నర్సింహ అన్నారు. ఆదివారం మండలంలోని యావపూర్‌లో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి మాట్లాడారు. ఈ పోటీల్లో ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్‌గౌడ్, యావపూర్ ఎంపీటీసీ శ్రీహరినాయక్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : క్రీడలు శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. మండల కేంద్రంలో ఎస్ఎన్‌పీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఎస్ఐ రాఘవేంద్రతో కలిసి ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు గుత్త ప్రేంచందర్‌రెడ్డి, ఏపూరి సతీష్, మందుగుల బాలకృష్ణ, కొన్‌రెడ్డి నర్సింహ, అంతంటి ధనరాజ్, కరెంటోత్ భిక్షపతినాయక్, కిషన్‌నాయక్, తదితరులున్నారు.

మచ్చ ప్రభాకర్‌రావుకు ఘన నివాళి



మోత్కూరు : నివాళులర్పిస్తున్న పద్మశాలీలు

మోత్కూరు : పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్‌రావు ఆదివారం మహబూబ్‌నగర్‌లోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. దీంతో మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలీలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పోచం భిక్షపతి, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు జెల్ది రాములు, పట్టణ అధ్యక్షుడు కూరపాటి రాములు, ప్రధాన కార్యదర్శి వంగరి రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ మృతి పట్ల ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంతాపం తెలిపారు. వారిలో సంఘం మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్, పట్టణ అధ్యక్షుడు నోముల యాదగిరి, గౌరవ అధ్యక్షుడు వంగ శ్రీనువాస్, జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం, నాయకులు సాయిని శ్రీకాంత్, శ్రీనువాస్, జ్ఞానేశ్వర్, పెంట శాంతమ్మ, సుల్తాన్ ధనలక్ష్మి ఉన్నారు.

ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు



భువనగిరి : అక్షింతలను పంపిణీ చేస్తున్న మాజీ డీఎస్పీ నళిని

భువనగిరి : పట్టణంలోని బంజారాహిల్స్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీరామ జన్మభూమి అక్షింతలను ఆదివారం మాజీ డీఎస్పీ దోమకొండ నళిని ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరినాథ్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, తెలంగాణ ప్రచార ప్రముఖ్ బాలస్వామి, సహ కార్యదర్శి తోట భానుప్రసాద్, దుర్గా వాహిని ప్రముఖ్ నాయకులు చామ రవీందర్, పోల శ్రీనివాస్‌గుప్తా, సుక్కల శ్రీశైలం, సందీప్, మల్లికార్జున్, వేణు పాల్గొన్నారు.

పట్టణంలోని 13వ వార్డులో ఆదివారం కౌన్సిలర్ జనగాం కవితానర్సింహాచారి ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గౌరి శంకర్, మన్నె శ్రీకాంత్‌కుమార్, నరేష్, శివ, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షింతలను ఆదివారం ఆ వార్డు కౌన్సిలర్ జనగాం కవిత నర్సింహాచారి ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ములుగురి గౌరీశంకర్, మన్నే శ్రీకాంత్, క్రాంతికుమార్, నరేష్ ఉన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఇంటింటికీ శ్రీఅయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బొల్లేపల్లి గ్రామంలో పూజలు నిర్వహించి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణం మణికంఠశర్మ, నాంపల్లి శ్రీనివాస్, గుమ్మడెల్లి పవన్, కొత్తపల్లి ఆనంద్, రావి భరత్‌రెడ్డి, శివప్రసాద్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో ఆదివారం అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరె స్వరూపమల్లేష్‌గౌడ్, ఉపసర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్, ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు, మచ్చ విఘ్నేశ్వర్, గాజుల రఘుపతి, ఆరె రమేష్, సోకం మల్లేష్, గాజుల రవికుమార్, ఆరె జంగయ్య, సోకం ఉపేందర్, మచ్చ బలరాం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెర్ల పరిధిలోని సిద్ధాపురం శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో అయోధ్య అక్షింతలకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు కరుణాకర్‌రెడ్డి, గ్రామస్తులు జగన్మోహన్ రెడ్డి, భిక్షపతి, పాపయ్య పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని రాయిపల్లిలో అయోధ్య రామజన్మభూమి నుంచి వచ్చిన అక్షింతలను ఆదివారం ఊరేగించి ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, పంజాల సుమతి, ఎంపీటీసీ యాస కవిత తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం)లో అక్షింతలను అందజేస్తున్న నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలోని రైల్వే, ఎంప్లాయిస్ కాలనీల్లో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఆదివారం పంపిణీ చేశారు. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి అక్షింతల కళశాలను భజనలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, సిందం లింగయ్య, కట్కూరి భిక్షపతి, మాండ్ర సత్యనారాయణ, అక్కెనపల్లి ప్రవీన్, బాసరాజు అశోక్‌కుమార్, గంగాపురం భూపాల్‌గౌడ్, చిన్నపాక స్వామి, చంద్రగిరి వెంకటేష్, మామిళ్లపల్లి ధీరజ్, మాండ్ర నవీన్, వంశీ పాల్గొన్నారు.



రామన్నపేట : అక్షింతల పంపిణీలో పాల్గొన్న భక్తులు

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ శంకరానందాస్వామిజీ భక్తులు ఉన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో అయోధ్య రామాలయ అక్షింతలు ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, దంతూరి సత్తయ్య, సిలోజు శ్రీరాములు, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, చీకటిమల్ల వెంకటేశ్వర్లు, హరిబాబు, మహేష్, మత్స్యగిరి, శ్రీనివాస్, పాండు, అభిరామ్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో ఆదివారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆడెపు విజయ, బీజేపీ మండల అధ్యక్షుడు జోరుక ఎల్లేష్, మాజీ ఎంపీటీసీ చాడ అనిత, గంధమల్ల పాండు, పైళ్ల వెంకట్‌రెడ్డి, రఘుపతి, ఆడెపు వెంకన్న, హరిబాబు, వెంకటరమణ ఉన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో పాటు మండలంలోని కుర్రారం గ్రామంలో అయోధ్య రామాలయ అక్షింతలను ఆదివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జూకంటి మమత బాలస్వామి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి లక్ష్మణ్, భక్తులు ఆర్ రాంరెడ్డి, పాండవుల లక్ష్మణ్‌గౌడ్, పెంటపర్తి నరేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, భాను, వేణు, మహిళలు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



యాదగిరిగుట్ట : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట : పట్టణంలో టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి రమేష్, ప్రధాన కార్యదర్శి దేవులపల్లి గణేశం, కలీముద్దీన్, ఇండ్ల శ్రీనివాస్, బకనగారి జంగయ్యలు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ఆదివారం ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాతరాజు బాలనర్సింహ, గరిసే రవి, మైసోళ్ల లక్ష్మీనరసింహ, వెలిమినేటి సత్యనారాయణ, మైసోళ్ల యాదగిరి, వెంకటేష్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : ఎస్‌టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆదివారం పట్టణంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరి రమేష్, ప్రధాన కార్యదర్శి దేవులపల్లి గణేశం మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, స్కావెంజర్‌లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో కలీముద్దీన్, ఇండ్ల శ్రీనివాస్, బకనగారి జంగయ్య ఉన్నారు.

దళిత బంధు లబ్ధిదారులను ఆదుకోవాలి

మోత్కూరు : దళిత బంధు లబ్ధిదారులకు నిధులు ఖాతాల్లో జమ చేసి ఆదుకోవాలని పలువురు లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. రెండో విడత దళితబంధులో ఎంపికైన లబ్ధిదారులకు సంబంధించిన అన్ని రకాల ధృవీకరణ పత్రాలను పరిశీలన చేసి దళిత బంధు పోర్టల్‌లో పేర్లను నమోదు చేశారని, బ్యాంకుల్లో జీరో అకౌంట్ తీయించి అకౌంట్లలో రూ.3లక్షల చొప్పున జమ చేశారని పేర్కొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా అంజయ్య

చౌటుప్పల్ : పట్టణంలోని గౌడ సంఘం కార్యాలయంలో ఆ సంఘం సమావేశాన్ని ఆదివారం మాజీ అధ్యక్షుడు బత్తుల లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతకింది అంజయ్య, ఉపాధ్యక్షుడిగా ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, చెవుగోని వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా తొర్పునూరి వెంకటేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బత్తుల శ్రీశైలం, సహాయ కార్యదర్శులుగా ఎం.సత్యనారాయణ, తొర్పునూరి బాబు, కోశాధికారిగా ఉప్పాగుల రమేష్, ప్రచార కార్యదర్శిగా ఊడుగు మల్లేష్, సాంస్కృతిక కార్యదర్శిగా వరగంటి మహేందర్, సంయుక్త కార్యదర్శిగా చెరుకు లింగస్వామితో పాటు పలువురు సభ్యులు ఎన్నికయ్యారు.

ఎమ్మెల్యేను కలిసిన ముక్తాపూర్ గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు బండారు ప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై వారు విన్నవించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుండాల : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



భువనగిరిరూరల్ : సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



చౌటుప్పల్‌లో నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



ఆలేరురూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, పాండురంగవిఠల్, ప్రసాద్‌రావు, అరుణకుమారి, సత్తిరెడ్డి, బాలనర్సింహ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో 1999-2000సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2005 - 06 పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో కిరణ్, జిన్న రాజు, నరేష్, వెంకటేష్, వరలక్ష్మి, బాలమణి పాల్గొన్నారు.